# డా. రాగమయికి

# నీరాజనం..



- పల్లెల్లో ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్న డా.మట్టా దంపతులు
- వివిధ గ్రామాలలో ప్రచారంలో పాల్గొన్న మువ్వా విజయబాబు
- హౌస్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం



**సత్తుపల్లి, కెరటం న్యూస్ ప్రతినిధి**

సత్తుపల్లి అసెంబ్లీ నియోజకవర్గ స్థానానికి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న మహిళ అభ్యర్థి డాక్టర్ మట్టా రాగమయి పెనుపల్లి మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పెనుబల్లి మండలంలోని ఉప్పలచెలక, భవన్నపాలెం, పార్థసారథి పురం, లింగగూడెం, గంగదేవపాడు, చిన్యా తండా, పెనుబల్లి గ్రామాల్లో రోడ్ షో నిర్వహించి ఎన్నికల ప్రచారం చేశారు. ప్రతి గ్రామంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఘన స్వాగతం పలుకుతూ ఆమె వెంట నడిచారు. పెనుబల్లి పాతబస్తీ రోడ్ షోలో ఆమె మాట్లాడుతూ.. మీ ఇంటి ఆడపడుచుగా భావించి మీ అక్కున చేర్చుకోవాలని కోరారు. మా కుటుంబంగత 60 సంవత్సరాల నుండి ప్రజాసేవకే అంకిత మైందని అన్నారు. మీ అందరి సహకారంతో ఎమ్మెల్యేగా గెలిచి ప్రజలకు దగ్గరగా సేవ చేసే భాగ్యాన్ని కల్పించాలని ఎమ్మెల్యే అన్న దర్పం లేకుండా మీతో కలిసిపోయి ప్రజాసేవ చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ఆమె ప్రజలకు వివరించారు. మీ ఇంటి ఆడపడుచుని ఆఖరి చాన్స్ గా మీ ముందుకు వచ్చానని సత్తుపల్లి నియోజకవర్గ చరిత్రలో మొదటిసారిగా మహిళకు ప్రజా సేవ చేసే అవకాశం కాంగ్రెస్ పార్టీ ద్వారా దక్కిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గుర్తు హస్తం గుర్తుపై ఈ పవిత్రమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని మట్టా రాగమయి అభ్యర్థించారు. కాంగ్రెస్ నేత ఖమ్మం మాజీ డిసిసిబి చైర్మన్ మువ్వా విజయ్ బాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కారు గ్యారెంటీలు పేదవారికి గృహ నిర్మాణానికి రూ.5 లక్షలు, 500 రూపాయలకు గ్యాస్, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం, పెన్షన్ల పెంపు, వ్యవసాయ రైతులకు, కూలీలకు, కౌలు రైతులకు ప్రోత్సాహాలు ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల్లో చేసిందని తెలిపారు. హస్తం గుర్తుపై ఓటు వేసి మట్టా రాగమయిని గెలిపించి అసెంబ్లీకి పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చీకటి రామారావు, సోమరాజు సీతారామారావు, మేకతోట్టి కాంతయ్య, బుక్కా కృష్ణవేణి, బొర్రా కోటేశ్వరరావు, గోగినేని రమేష్, పొట్లపల్లి వెంకటేశ్వర రావు, చీకటి నరసింహారావు, రామిశెట్టి మనోహర్ నాయుడు, వీరబోయిన ప్రకాష్, అనిల్ కుమార్, చిలక బత్తుల చెన్నారావు, బొర్రా బాబు, మల్లెల రాజా, అన్నపరెడ్డి శ్రీను, వేముల కిరణ్, చీపు నరసింహారావు, వంగ వెంకటేశ్వరరావు, మాలోతు రాధాకృష్ణ, పంది వెంకటేశ్వరరావు, జిల్లెల్ల నర్సింహా స్వామి, కాంగ్రెస్

**హౌస్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం**

హౌస్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం సోమవారం ఘనంగా నిర్వహించారు. మెట్ట ఆంజనేయ స్వామి ఆలయ ఎదురుగా ఉన్న మామిడి తోటలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు సత్తార్ మాట్లాడుతూ పెయింటింగ్ నియోజకవర్గ పెయింటింగ్స్ వర్కర్లందరూ కాంగ్రెస్ పార్టీకే సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. డాక్టర్ మట్టా కుటుంబం కరోనా సమయంలో ప్రాణ త్యాగం చేసి ఎంతో మంది పేద ప్రజలకు ప్రాణం పోశారన్నారు. అందులోమా కుటుంబాలను ఆదుకున్నారని వారన్నారు. మట్టా కుటుంబానికి ఆస్తులు డబ్బులు మీద ఆశ లేదని ప్రజా సేవ చేయడానికి రాజకీయ రంగంలోకి వచ్చారని యూనియన్ నాయకులు అన్నారు. అనంతరం డాక్టర్ మట్టా దయానంద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పెయింటింగ్ వర్కర్స్ కు యూనియన్ భవనాన్ని కట్టిస్తానని వర్కర్ల అందరికీ హెల్త్ కార్డులు, ఇన్సూరెన్సు లు అందరికీ ఉండే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వారిని అన్ని విధాల ఆదుకుంటానని అన్నారు, మీరు ఎప్పుడు వచ్చినా అందువలన మీకు అందుబాటులో ఉండే వ్యక్తిని అని పుట్టింది, పెరిగింది సత్తుపల్లిలో అనే విషయం నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసు అని కొంతమంది నాయకులు నా మీద ఏదేదో కొన్ని అత్యంత ప్రచారాలు చేస్తూ ప్రజలను తమ వైపు తిప్పుకుందామని చూస్తున్నారు కానీ ప్రజలు మాత్రం కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐ టి యు సి తడికమళ్ళ యోబు, నిమ్మటూరి రామకృష్ణ, పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు షేక్ అబ్దుల్ సత్తార్, పూరేటి రవి, దేశి రెడ్డి ప్రసాద్ రెడ్డి, ఏ సూరి హనుమంతరావులతో పాటు 200 వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# మధిరలో భట్టి విక్రమార్క

# బౌండరీ సాధిస్తారు..

- పథకాల పేరుతో ప్రజలను మోసగించింది బీఆర్ఎస్
- డిసెంబర్ 3న కాంగ్రెస్ ప్రభుత్వం రాబోతోంది
- ఎడవల్లి, మేడిపల్లి గ్రామాల పర్యటనలో మల్లు నందిని



**ముదిగొండ, కెరటం న్యూస్ ప్రతినిధి**

మధిర నియోజకవర్గంలో సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క నాలుగోసారి విజయం సాధించి బౌండరీ కొడతారని బట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క అన్నారు. గడచిన పదేళ్లలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలోని ప్రజలందరినీ వివిధ పథకాల పేరుతో నిలువుగా మోసం చేసిందని ఆమె అన్నారు. డిసెంబర్ 3న వెల్లడి కానున్న తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని ఆమె జోష్యం చెప్పారు. ముదిగొండ మండలం ఎడవల్లి, మేడేపల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించిన మల్లు నందిని ఈ సందర్భంగా టిఆర్ఎస్ ప్రభుత్వం పై సంచలన విమర్శలు చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సిఎల్పీ నేత భట్టి విక్రమార్క మల్లు సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ నందిని విక్రమార్క యడవల్లి, మేడేపల్లి ముదిగొండ మండలంలో మాట్లాడుతూ... ఇంతటి ఘన స్వాగతం పలికిన యడవల్లి గ్రామ ప్రజలకు తరుపున, భట్టి విక్రమార్క తరుపున ధన్యవాదాలు తెలిపారు. నాలుగోవ సారి మధిర నుండి గెలవడం ఖాయమనీ అన్నారు. ఈ ర్యాలీ విజయోత్సవ ర్యాలీ లాగా ఉన్నదని హర్షం వ్యక్తం చేశారు. మీ దగ్గర ఉన్న ఆయుధం తో ఈ నెల 30 న జరిగే ఎన్నికల్లో ఈ ప్రభుత్వాన్ని ఇంటికి పంపాలని అమె కోరారు. ఈ ప్రభుత్వం ప్రజలను అందర్నీ మోసం చేసిందని విమర్శించారు. డిసెంబర్ 3 న ఈ తెలంగాణ లో కాంగ్రెస్ జెండా ఎగరబోతుందని నందిని జోస్యం చెప్పారు. ఈ రాష్ట్రాన్ని నడిపించే నాయకుడు భట్టి విక్రమార్క కాబోతున్నారని ఆమె అన్నారు. అందరికీ గ్యారంటీ కార్డులు ఇచ్చాం అవన్నీ కచ్చితంగా అమలు చేస్తారని అన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీ అమలు చేసి భట్టి విక్రమార్క అందరికీ న్యాయం చేస్తారని అన్నారు. ఇక్కడ ఆల్ రెడీ మనం గెలిచాం ఇక మిగిలింది మరో ఘట్టం మాత్రమేనని అన్నారు. రెండు లక్షల రునమాఫి చేస్తుంది కాంగ్రెస్ ఆడపిల్ల పెళ్లికి లక్ష రూపాయిలు తో పాటు తులం బంగారం ఇస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. మహిళలు 2500 వందల రూపాయిలు, గ్యాస్ 500, బస్ లో ఉచిత ప్రయాణం, ఇలా ప్రకటించిన ఆరు గ్యారంటీలు అందిస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. ఊరు దాటితే దారి తెలియలియని నాయకులు కు భట్టి విక్రమార్కకి పోలికా అని ఎద్దేవా చేశారు. దళిత మహిళ మరియమ్మ కేస్ లో ఈ నాయకులు ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. రాష్ట్రం మొత్తం కదిలించి వారికి న్యాయం చేసింది భట్టి విక్రమార్క అనీ, రాష్ట్రం మొత్తం తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు భట్టి విక్రమార్క మాత్రమే నని మల్లు నందిని స్పష్టం చేశారు.

